# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం | 12 మార్చి 2025 | పేజీలు 8


- పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కనకయ్య..
- నియోజకవర్గంలో ప్రజల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి హామీ..
- తులరా ప్రాజెక్ట్ కట్ట పెంచుతే సుమారు 12 వందల ఎకరాలకు సాగు, తాగు నీరు..

-2లో

# బయ్యారం అడవుల్లో.. ఎమ్మెల్యే కనకయ్య పర్యటన..

## ట్రాక్టర్‌పై కుర్చొని తులారం ప్రాజెక్ట్ అయకట్టును సందర్శించి పరిశీలించారు..



# నేటి నుంచే అసెంబ్లీ

# 17న లేదా 19న బడ్జెట్

- తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ స్పీచ్
- 14న హోలీ హాలిడే 17న లేదా 19న బడ్జెట్
- సభ ముందుకు రానున్న 42% బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు

-5లో



హైదరాబాద్ పెన్ పవర్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి మొదలు కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్తో పాటు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సభ ఆమోదం తీసుకోనున్నారు. నేడు తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి..గవర్నర్ ప్రసంగం

- ఎస్ఎల్బీసీలో గల్లంతైన ఏడుగురి కోసం సెర్చ్
- నాన్ స్టాప్ గా వస్తున్న నీటి ఊట, పేరుకు పోతున్న బురద
- టీబీఎం మిషన్ కట్ చేసి శిథిలాలను తొలగిస్తూ ముందుకు
- 13.200 కి. మీ వరకు లోకో ట్రైన్ ద్వారా.. తర్వాత కాలినడకన

# ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి రోబో 110 మందితో రెస్క్యూ టీం..



హైదరాబాద్ పెన్ పవర్: సొరంగంలో గల్లంతైన ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇవాళ రోబోను రంగంలోకి దించారు. మొత్తం 8 మందిలో గుర్ ప్రీత్ సింగ్ మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. కేరళకు చెందిన కేడావర్ డాగ్స్, జీపీఆర్ సిస్టం ద్వారా గుర్తించిన ప్రదేశాల్లో సింగరేణి కార్మికులు, ర్యాట్ హోల్ మైనర్లు తవ్వకాలు జరిపినా ఫలితం లేక పోయింది. దీనికి తోడు పై నుంచి నిరంతరంగా నీటి ఊట వస్తుండటం, బురద పేరుకుపోతుండటంతో రెస్క్యూ ఆపరేషన్ లోకి రోబోను రంగంలోకి దించారు అధికారులు. చివరి పాయింట్ వద్ద గల్లంతైన వారి మృతదేహాలు లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

-5లో

# నిరుద్యోగులకు కొత్త స్కీం.. అర్హతను బట్టి రూ.3 లక్షలు.. మార్చి 15 నుంచి దరఖాస్తులు

హైదరాబాద్ పెన్ పవర్: నిరుద్యోగుల కోసం కొత్త స్కీంను అమలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6 వేల కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. 5 లక్షల మంది కోసం రూ.6 వేల కోట్లతో పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు భట్టీ. సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ కోసం ఈ కొత్త స్కీం ను తీసుకొస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మార్చి 15 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. నిరుద్యోగుల అర్హతను బట్టి 3 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం చేస్తామని అన్నారు. తెలంగాణలో విద్యార్థులు, నిరుద్యోగుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఇప్పటికే జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ నుకూడా ప్రోత్సహించేందుకే ఈ కొత్త స్కీం తీసుకొస్తున్నట్లు తెలిపారు. రూ.540 కోట్లతో ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణాలు పూర్తి చేస్తామని, అందులో భాగంగా మొదట 15.5 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు భట్టి. తమ ప్రభుత్వం కార్పోరేషన్ల ద్వారా నిరుద్యోగులకు, యువతకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తోందని, గత ప్రభుత్వం కార్పోరేషన్లను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.



# ఆదిలాబాద్ లో ఏసీబీకి చిక్కిన డీఈ.. రూ. 2లక్షలు లంచం డిమాండ్ చేసి బుక్కయ్యాడు



హైదరాబాద్ పెన్ పవర్: ఆదిలాబాద్ లో విద్యా మౌలికవసతుల డీఈగా విధులు నిర్వహిస్తున్న శంకర్ ఏసీబీకి పట్టుబడ్డాడు. కాంట్రాక్టర్ నుంచి రెండు లక్షలు డిమాండ్ చేసిన శంకర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మంగళవారం ( మార్చి 11 ) జరిగిన ఈ ఘటనకు

-5లో

- పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కనకయ్య..
- నియోజకవర్గంలో ప్రజల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి హామీ..
- తులరా ప్రాజెక్ట్ కట్ట పెంచుతే సుమారు 12 వందల ఎకరాలకు సాగు, తాగు నీరు..





# బయ్యారం అడవుల్లో.. ఎమ్మెల్యే కనకయ్య పర్యటన..

## ట్రాక్టర్‌పై కుర్చొని తులారం ప్రాజెక్ట్ అయకట్టును సందర్శించి పరిశీలించారు..





**మహబూబాబాద్ జిల్లా, పెన్ పవర్, మార్చి 11:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల శివారు అటవీ ప్రాంత%శీ%లో ఉన్న గ్రామాల్లో ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించారు.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.. కారాడవిలో ట్రాక్టర్‌పై ప్రయాణించి తులరాం ప్రాజెక్ట్ అయకట్టు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు.. పాకాల వాగు నుండి నీటిని తులారం ప్రాజెక్టు తీసుకవచ్చి బయ్యారం, మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించనున్నట్లు తెలిపారు..

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని అడవిలో ట్రాక్టర్‌పై సుమారు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించి తులరాం ప్రాజెక్ట్ అయకట్టు ప్రాంతాలను పరిశీలించారు.. తులరా ప్రాజెక్ట్ కట్ట ఎత్తును పెంచుతే సుమారు 12 వందల ఎకరాలకు సాగు, తాగు నీరు అందుతుందిని చుట్టుపక్కల రైతులు , బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వివరించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మీ సమస్యను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్ళి పరిష్కరిస్తానని హమీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతు... తులారం ప్రాజెక్టు ఆయకట్టు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గతంలో పలుమార్లు అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి రైతుల సాగు నీరు సమస్య తీసుకెళితే స్పందించలేదన్నారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి సర్కార్..! నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. పాకాల వాగు నుండి నీటిని తులారం ప్రాజెక్టు తీసుకవచ్చి బయ్యారం, మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.. ఎజెన్సీలో ఎమ్మెల్యే పర్యటన నేపధ్యంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూండ భారీ బందోబస్త్ మధ్య కొనసాగింది ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంట బయ్యారం సొసైటీ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి, రైతులు, కాంగ్రెస శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..










# హైటెక్ సిటీలో స్టూడెంట్స్ కారు ఓవర్ స్పీడ్ : నాలుగు పల్టీలు కొట్టి.. తుక్కుతుక్కు అయ్యింది




హైదరాబాద్ పెన్ పవర్:స్పీడ్ థ్రిల్స్ బట్ కిల్స్.. అనే కొటేషన్ చాలా చోట్ల చూస్తూనే ఉంటాం. ఓవర్ స్పీడ్ ప్రమాదంటూ హైవేల్లో, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర హోర్డింగ్స్ తో ప్రభుత్వం ఎంత అవగాహన కల్పిస్తున్నప్పటికీ జనాల్లో అవగాహన మాత్రం రావట్లేదు.ముఖ్యంగా యూత్.. చేతిలో బైక్ లేదా కార్ ఉందంటే చాలు ఓవర్ స్పీడ్ తో దూసుకెళ్తుంటారు. అలా ఓవర్ స్పీడ్ లో వెళ్లి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా తల్లిదండ్రులకు కడుపుకోత విధిస్తున్నారు చాలామంది. హైదరాబాద్ లో ఓవర్ స్పీడ్ వల్ల జరిగిన కార్ యాక్సిడెంట్ లో ఓ ఇంజనీరింగ్ విద్యార్థి ప్రాణాలు కోల్పోగా మరో నలుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ( మార్చి 11 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట నియో పోలీస్ సర్కిల్ ఆటోస్టాండ్ దగ్గర జరిగింది ఈ ప్రమాదం. అతివేగంగా వచ్చి ఎలక్ట్రిక్ పోల్ ను ఢీకొట్టడంతో కారు నాలుగు పల్టీలు కొట్టి తుక్కుతుక్కుయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కారులో ప్రయాణిస్తున్న విద్యార్థులంతా ఎంజీఐటీ కాలేజీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ అని సమాచారం. గండిపేట్ లోని కాలేజ్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతుండగా ప్రమాదం జరిగింది. మితి మీరిన వేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో బాధితుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# ద వెయిట్ ఈజ్ ఓవర్.. కోర్టు తీర్పుపై అమృత ఎమోషనల్ పోస్ట్




హైదరాబాద్ పెన్ పవర్:దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నిందితులకు శిక్షలు కరారు చేస్తూ ఇచ్చిన కోర్టు తీర్పుపై అమృత ప్రణయ్ స్పందించింది. కోర్టు తీర్పు వెలువడిన తర్వాత ప్రణయ్ తండ్రి, కుటుంబ సభ్యులతో పాటు పోలీసు అధికారులు, ప్రజా సంఘాల నేతలు, మేధావులు స్పందించారు. ఈ తీర్పు కులోన్మాద పరువు హత్యలు చేసే వారికి గుణపాఠం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ ఈ కేసులో ప్రధాన బాధితురాలు, ప్రణయ్ హత్యతో తీవ్రంగా నష్టపోయిన అమృత ఎక్కడంటూ ఆమె స్పందన గురించి తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎదురు చూస్తున్న క్రమంలో.. మంగళవారం (మార్చి 12) అమృత స్పందించింది. ద వెయిట్ ఈజ్ ఓవర్.. అంటూ సోషల్ మీడియా వేదికగా ఎట్టకేలకు అమృత స్పందించింది. తన మద్ధతు దారులకు ధన్యవాదాలు చెపుతూ.. "ద వెయిట్ ఈజ్ ఓవర్.. చివరికి న్యాయం జరిగింది. పరువు పేరున జరిగే ఇలాంటి దారుణ ఘటనలను ఈ తీర్పు తగ్గిస్తుందని భావిస్తున్నాను" అని ఇన్?స్టాగ్రామ్ లో తన అకౌంట్ లో పోస్ట్ చేసింది. అదే విధంగా పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపింది అమృత. "ఈ పోరాటంలో తమకు మద్ధతుగా నిలిచిన పోలీసు అధికారులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు, మీడియాకు హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ పేర్కొంది."నా కొడుకు పెరుగుతున్నాడు. నా మెంటల్ హెల్త్, నా కొడుకు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మీడియా ముందుకు రాలేకపోతున్నా. ఎలాంటి ప్రెస్ మీట్ పెట్టలేకపోతున్నా. మా భద్రతను దృష్టిలో ఉంచుకుని మా మద్ధతు దారులు, వెల్ విషర్స్ అర్థం చేసుకుంటారని భావిస్తున్నాను" అని పోస్ట్ చేసింది. అదే విధంగా రెస్ట్ ఇన్ పీస్ అంటూ ప్రణయ్ కు నివాళులు అర్పిస్తూ ఇన్?స్టా పోస్ట్ పెట్టింది అమృత. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పు సోమవారం (మార్చి 10) వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏ1గా ఉన్న అమృత తండ్రి మారుతీరావు చనిపోవటంతో.. ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు ఉరి శిక్ష విధించింది కోర్టు. మొత్తం ఎనిమిది మందిని దోషులుగా నిర్ధారించిన కోర్టు.. సుభాష్ శర్మకు మరణ శిక్షతో విధించగా.. మిగతా ఆరుగురికి జీవిత ఖైదు విధించింది కోర్టు. మొత్తం 78 మంది సాక్షులను విచారించిన న్యాయస్థానం.. అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడన్న కారణంగానే ప్రణయ్ ను హత్య చేసినట్లు నిర్ధారించింది కోర్టు. అమృత తండ్రి మారుతీరావు సుపారీ ఇచ్చి.. ప్రణయ్ ను హత్య చేయించినట్లు కోర్టు స్పష్టం చేసింది.

# రేవంత్ రెడ్డిని కలిసిన మంచు మోహన్ బాబు, మంచు విష్ణు

**రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించిన సినీ నటులు**

**రేవంత్ రెడ్డితో పలు అంశాలపై చర్చించామని విష్ణు ట్వీట్**

**చిత్ర పరిశ్రమకు ఆయన చొరవ చూపుతున్నారని కితాబు**



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు, ఆయన తనయుడు మంచు విష్ణు కలిశారు. ముఖ్యమంత్రికి శాలువా కప్పి సన్మానించారు. ముఖ్యమంత్రితో భేటీకి సంబంధించిన ఫొటోలను మంచు విష్ణు తన 'ఎక్స్' ఖాతా వేదికగా పంచుకున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం తమకు లభించిందని మంచు విష్ణు పేర్కొన్నారు. పలు ముఖ్యమైన అంశాలపై ఆయనతో చర్చించడం ఆనందంగా ఉందని రాసుకొచ్చారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆయన చూపిన చొరవకు, నిబద్ధతకు ధన్యవాదాలు అని తెలిపారు.

# ఎలన్‌మస్క్ స్టార్‌లింక్ ఇండియాకు వచ్చేస్తోంది: ఎయిర్‌టెల్‌తో ఒప్పందం




హైదరాబాద్ పెన్ పవర్:ఎలన్‌మస్క్ ఇండియాలోకి ఎంట్రీ అయిపోయాడు..మొన్నటికి మొన్న టెస్లా కార్లు.. ఇప్పుడు స్టార్?లింక్ ఇంటర్నెట్ సేవలు. శాటిలైట్ల నుంచి నేరుగా ఇంటర్నెట్ సేవలు అందించే స్టార్‌లింక్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది కేంద్రం. ఇండియాలో ఎయిర్ టెల్‌తో కలిసి పని చేయటానికి ఒప్పందం కూడా చేసుకున్నారు. భారతదేశంలో స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను అందించేందుకు బిలియనీర్ ఎలోన్ మస్క్ ఏరోస్పేస్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో భారతీ ఎయిర్‌టెల్ టైఅప్ అయినట్లు ప్రకటించింది. ఇదే విషయంపై మార్చి 11న స్పేస్ ఎక్స్, భారతీ ఎయిర్‌టెల్ ఓ సంయుక్త ప్రకటన చేశారు. భారతదేశంలో స్టార్‌లింక్ మొట్టమొదటి అధికారిక ఒప్పందం. అయితే దేశంలో స్టార్‌లింక్ సేవలను విక్రయించడానికి SpaceX నియంత్రణ ఆమోదాలకు లోబడి ఉంటుంది. భారతదేశంలోని కస్టమర్లకు స్టార్‌లింక్ హై-స్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందించేందుకు స్పేస్?ఎక్స్, భారతీ ఎయిర్‌టెల్‌తో ఒప్పందంపై సంతకం చేసింది. ఇది ఇండియాలో ఎలాన్ మస్క్ మొదటి ఒప్పందం.ఎలాన్ మస్క్ స్పేస్ ఎక్స్‌తో కలిసి పనిచేయడం ఓ ముఖ్యమైన మైలురాయి. ఇది తరువాతి జనరేషన్ కి శాటిలైట్ కనెక్టివిటీకి అందించేందుకు మా నిబద్ధతకు నిదర్శనం అని భారతీ ఎయిర్ టెల్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ విట్టల్ అన్నారు. ఇటీవల టెస్లా కార్ల షోరూం ఏర్పాటుకు ముంబైలో ఓ స్థలాన్ని లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే..కార్లతోనే ఎలాన్?మస్క్ ఇండియాలో అడుగు పెడతారని అనుకున్నారంతా.. అయితే భారతీ ఎయిర్‌టెల్‌తో ఒప్పందం.. ఇండియాలో స్టార్?లింక్ శాటిలైట్ కనెక్టివిటీతో ఎలాన్‌మస్క్ అడుగు పెడుతున్నారు. ఒప్పందం తర్వాత కనెక్టివిటీ తదుపరి.

## ఇండస్ ఇండ్ బ్యాంక్ నష్టాల పరంపర.. ఏడాదిలో 1రూ. 80వేల కోట్లు లాస్..55 శాతం తగ్గిన షేర్ ధర




హైదరాబాద్ పెన్ పవర్: ఇండస్ ఇండ్ బ్యాంక్ నష్టాల పరంపర కొనసాగుతోంది. ఒక్క ఏడాదిలో రూ. 80వేల కోట్ల నష్టాలను చవిచూసింది. షేర్ ధర 55 శాతం తగ్గింది. మంగళవారం (మార్చి11)ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్ ధర 26 శాతం పడిపోయింది.ఇది వరసగా ఐదో సెషన్ లో నష్టాలను కొనసాగించింది. ఈ ప్రయివేట్ రంగ బ్యాంకు దాని డెరివేటివ్స్ పోర్ట్ ఫోలియోను ప్రకటించిన తర్వాత షేర్ ధర పడిపోయింది. ఇంట్రాడేలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (%చీఙ%) ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు 26.01 శాతం పడిపోయి రూ.666.25 కనిష్ట స్థాయికి చేరాయి. దీనితో బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ పడిపోయింది. జనవరి 2024 నుంచి కంపెనీ దాదాపు రూ.78వేల 762 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను కోల్పోయింది. ప్రస్తుత మార్కెట్ విలువ రూ.51వేల28 కోట్లుగా ఉంది. ఇది యెస్ బ్యాంక్ మార్కెట్ క్యాప్ తో పోలిస్తే తక్కువ. ప్రస్తుతం యెస్ బ్యాంక్ మార్కెట్ క్యాప్ ఇది రూ.51వేల 326.07 కోట్లుగా ఉంది.మంగళవారం నాటి ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్ పతనం 2020 నవంబర్ 3 తర్వాత ఇదే అత్యధికం.

## అంగన్వాడీల డిమాండ్లు న్యాయబద్ధమైనవి




హైదరాబాద్ పెన్ పవర్:అధికారంలో వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చి, ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తుంది కూటమి ప్రభుత్వమని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. వారి గొంతు నొక్కి, ఆందోళనలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట. అంగన్వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవి. వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చించాలి. అంగన్వాడీలకు నెలకు గౌరవ వేతనం రూ.26వేలు ఇవ్వాలి. తక్షణం గ్రాట్యూటీ చెల్లింపు హామీని అమలు చేయాలి. మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలి. హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి. పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. విధి నిర్వహణలో అంగన్వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ.20వేలు ఇవ్వాలి. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమము



హైదరాబాద్ పెన్ పవర్:సింగరేణి సంస్థ ఆర్జీ టుడివిజన్ ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశాల మేరకు ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా సెక్టార్ 3 డిస్పెంసరి నందు ఆరోగ్య అధికారిణి శ్రీమతి డా.పద్మ కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమము నిర్వహించారు.మన శరీరంలో అన్ని అవయవాల కన్నా కిడ్నీలు మూత్రపిండాలు అద్భుతమైనవి మనం సంపూర్ణమైన ఆరోగ్యంగా జీవించడానికి ఇది ఎంతో కీలకమైన పాత్ర వహిస్తాయి రక్తంలోని విష పదార్థాలను వ్యర్థ పదార్థాలను ఎక్కువగా ఉన్న నీటిని తొలగిస్తాయి. రక్తాన్ని ఫిల్టర్ చేయడమే కాక శుద్ధి చేస్తాయి. రక్తపోటును నియంత్రిస్తాయి ఎముకలు పటిష్టతను కాపాడుతాయి ఎర్ర రక్త కణాల తయారీలో ముఖ్యపాత్ర వహిస్తాయని డాక్టర్ పద్మ తెలిపారు. కిడ్నీలు సరిగ్గా పని చేయాలంటే నిత్యము వ్యాయామము రక్తపోటు గ్లూకోజులు నిలువలను స్థిరంగా ఉంచుకోవడం ఉప్పు వినియోగం తగ్గిస్తూ పొగాకు ఉత్పత్తుల వాడకూడదు. అలాగే రోజుకు 4 నుంచి 6 లీటర్ల నీళ్లు త్రాగాలి. నొప్పి నివారణ మందులు అధికంగా తీసుకోకుండా ఉండాలని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి నెలలో రెండవ గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం గా పాటించడం జరుగుతుందని వారు తెలిపారు ఈకార్యక్రమములో మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సానిటరి ఇన్స్పెక్టర్ రామకోటి, వైద్య సిబ్బంది మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన చేపట్టడం చారిత్రాత్మకం




హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమని విశ్వబ్రాహ్మ ణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి అన్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడు తూ 'మేము ఎంతో మాకు అంత' అనే నినాదంతో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ముఖ్యమం త్రి నిర్ణయించడం హర్షణీయమ న్నారు.గత నాలుగు రోజుల క్రితం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా నని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో వివాదాల జోలికి పోకుండా రాష్ట్ర నాయకులతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని నియమించి నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు డు భీమోజు సురేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు ముల్కల గోవర్ధన్ శాస్త్రీ, జిల్లా ప్రదాన కార్యదర్శి రామగిరి రాజమౌళి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు శృంగారపు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు నాగులమల్యాల ప్రసాద్, అబ్బోజు కోటయ్య, నూతి రవిందర్ చారి, గర్రెపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే జంక్షన్ల కూల్చివేతలు



హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంచిర్యాల పట్టణంలో నిర్మించిన జంక్షన్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ .అనంతరం నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మంచిర్యాల పట్టణంలో రూ. 4 కోట్లతో జంక్షన్లను నిర్మిస్తే కేవలం స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు రాజకీయ కక్ష తో సర్కిల్ కుదింపు నెపంతో జంక్షన్ లను కూల్చివేయడం చాలా దారుణమని నా పై రాజకీయ కక్షతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. పట్టణంలోని ఐబీ చౌరస్తా నుంచి లక్ష్మీ టాకీస్ చౌరస్తా వరకు నిర్మించిన నాలుగు జంక్షన్ల ను బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందిఅయితే వీటిని కుదించడం కోసం చేపట్టిన కూల్చివేతలను సరికాదన్నారు ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే ప్రేమ్ సాగర్ రావు కి బుద్ధి చెప్తారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ సభ్యులందరూ పాల్గొనడం

# నేటి నుంచే అసెంబ్లీ

# 17న లేదా 19న బడ్జెట్

- మొదటి పేజీ తరువాయి

ఉంటుంది. గవర్నర్ ప్రసంగం పై మరుసటిరోజు ధన్యవాద తీర్మానం ఉంటుంది. 14న హోలీ కావడంతో సభ జరగదు. ఒకవేళ ధన్యవాద తీర్మానం చర్చ కౌన్సిల్లో పూర్తి కాకపోతే 15న కూడా దానిపై చర్చించే చాన్స్ ఉంది. 17న ఎస్సీ వర్గీకరణ బిల్లుపై, 18న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై అసెంబ్లీలో చర్చించి ఆమోదం తీసుకుంటారని సమాచారం. ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశపె ట్టనున్నట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత పద్దులపై చర్చించనున్నారు. నెలఖారు వరకు బడ్జెట్ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. ఒకవేళ రాష్ట్ర బడ్జెట్ను 17న పెడితే చివరలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు పెట్టే అవకాశం ఉంటుంది. బీఏసీ సమావేశంలో చర్చించిన తరువాత సభ నిర్వహించే రోజులపై పూర్తి క్లారిటీ రానుంది.

**బీసీ, ఎస్సీ ఎజెండాతో ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు**

బడ్జెట్ సమావేశాలు ఈసారి గరం గరంగా సాగనున్నట్లు తెలుస్తున్నది. మాజీ సీఎం, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సభకు హాజరవుతానని సంకేతాలు పంపించారు. దీంతో మొత్తం బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు రోజూ ఆయన వస్తారా లేక ఒకటి, రెండు రోజులు మాత్రమే వస్తారా? అనేదానిపై క్లారిటీ లేదు. ప్రతిష్టాత్మకమైన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులతో పాటు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించనుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో సభలో వ్యవహరించనున్నట్లు తెలుస్తున్నది. ఇందుకోసం గత ప్రభుత్వం పదేండ్లలో బీసీలు, ఎస్సీలకు ఏం చేసిందనే దానిపై బీఆర్ఎస్ ను ఎండగట్టనుంది. దేశవ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు తగిన విధంగా రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీ ని కార్నర్ చేయనుంది. సాగు, తాగునీటితో పాటు రుణమాఫీ, రైతు భరోసా, గురుకులాలు, గ్యారంటీల అమలుపై అధికార పక్షాన్ని ప్రతిపక్షాలు ఇరుకున పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి.

**అన్ని ప్రశ్నలకు అధికారులు పూర్తి సమాధానాలు పంపాలి: సీఎస్**

అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు సంబంధించి ఉన్నతాధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు.

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆఫీసర్లకు ఆమె సూచించారు. బడ్జెట్ సెషన్లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించు కోవాలన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సీఎస్ స్పష్టంచేశారు.

## కోమటిరెడ్డి, రేవంత్ రెడ్డి తప్పుడు వాగ్దానాలు ఇచ్చారు

**హైదరాబాద్ పెన్ పవర్:** నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వద్ద ఆర్ఆర్ఆర్ బాధితులు ధర్నాకు దిగారు. ఆర్ఆర్ఆర్ భూనిర్వాసితుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేసారు.

భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అన్యాయంగా రైతుల భూములను లాక్కుంటుందని అన్నారు. ఉత్తర భాగంలో అలైన్మెంట్ ని ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్లకు బదులుగా 40 కిలోమీటర్లకు మారుస్తూ కొత్త డిపిఆర్ ను తయారు చేయాలి. వద్ద ఔటర్ రింగ్ రోడ్డు 25-28 కిమీ తీసుకోవడం వలన ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాలు, హెచ్ఎండి లేఅవుట్లు రెండు మూడు భాగాలుగా విడిపోతాయి. ఈ ప్రాంతాలలో ఎకరాకి 2 నుండి 5 కోట్ల విలువగల భూములు, గజానికి 20వేల రూపాయలు గల ప్లాట్లు, ఇండ్లు ప్లాట్ల యజమానులం. భూములు కోల్పోతున్నారు. రాజకీయ నాయకుల సౌలభ్యంకోసమే ఆర్ఆర్ఆర్ ఏర్పాటు తప్ప రైతుల కోసం కాదు. ఇప్పటివరకు ఉత్తరభాగానికి ఎలాంటి డీపీఆర్ ఏర్పాటు చేయలేదు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డి తప్పుడు వాగ్దానాలు ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారు. దక్షిణ భాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఉత్తరభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు డిపిఆర్ చేసుకున్నాయి. రాజకీయ నాయకుల భూములు ఫామ్ హౌస్ లు కొనుగోలు చేయడం వల్లనే రైతులకు అన్యాయం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతుంది



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నది.. సాగుకు సరిపడా నీళు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు..కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తల్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవు అని కేటీఆర్ పేర్కొన్నారు.కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం ఉండే అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించారని మండిపడ్డారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనంలో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చింది. ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ! అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆదిలాబాద్ లో ఏసీబీకి చిక్కిన డీఈ.. రూ. 2లక్షలు లంచం డిమాండ్ చేసి బుక్కయ్యాడు

- మొదటి పేజీ తరువాయి

సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. ఆదిలాబాద్ మైనారిటీ బాలికల కళాశాలకు రెండు కోట్లు మంజూరు కాగా.. ఆ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ దగ్గర డీఈ శంకర్ రూ. 2లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.రెండు లక్షలు లంచం డిమాండ్ చేసిన శంకర్ తో రూ. లక్ష కు ఒప్పందం కుదుర్చుకున్నారు కాంట్రాక్టర్. అందులో మొదటి విడతగా రూ. 50వేలు చెల్లిస్తుండగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. శంకర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు బుధవారం ( మార్చి 12 ) కరీంనగర్ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని.. లంచం ఇచ్చి అవినీతి అధికారులను ప్రోత్సహించద్దని కోరుతున్నారు ఏసీబీ అధికారులు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి రోబో: 110 మందితో రెస్క్యూ టీం..

- మొదటి పేజీ తరువాయి

దీంతో హైదరాబాద్కు చెందిన అన్వి రోబో తో నిపుణులు రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా లోపలికి వెళ్లారు. 13.200 కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్ ద్వారా చేరుకుంటారు. అక్కడనుండి 13.850 కిలోమీటర్ల వరకు కాలినడకన శిథిలాలు, మట్టి, బురద, రెండు ఎస్కవేటర్ల మట్టి, శిథిలాల మధ్య జాగ్రత్తలు పాటిస్తూ చేరుకోవాల్సి ఉంటుంది. 17 రోజులపాటు నిరంతరం శ్రమించిన రెస్క్యూ బృందాలకు కార్మికుల జాడ లభించకపోవడంతో రోబో ద్వారా అయినా ఆచూకీ లభిస్తుందనే ఆశతో రంగంలోకి దింపారు.

మానవులు చేరుకోలేని ప్రదేశానికి రోబోను పంపి సహాయక చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా ఉన్నతాధికారులు రెస్క్యూ ఆపరేషన్ను కొనసాగిస్తున్నారు. లోపల శిథిలాలు, మట్టి, బురద సహాయక చర్యలకు అడ్డంకిగా మారడంతోపాటు నీటి ఊట కొనసాగుతూ ఉండటంతో సహాయక బృందాలు జాగ్రత్తలు పాటిస్తున్నారు.

## భద్రత లోపమనే ముందు బాధ్యతగా సహకరించడం కూడా అవసరం

**హైదరాబాద్ పెన్ పవర్:** వైఎస్ జగన్ ఇంటి దగ్గర అగ్నిప్రమాదం ఘటనపై శాసనమండలిలో హోంమంత్రి అనిత స్పందించారు. భద్రత లోపమనే ముందు బాధ్యతగా సహకరించడం కూడా అవసరం. ఏ ప్రమాదం, నేరం జరిగినా పరిసర ప్రాంతాల ప్రజల ద్వారా సమాచారం, సీసీ టీవీ కెమెరా ఫుటేజ్ విచారణలో కీలకం. నేరం జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల దృశ్యాలు రికార్డై ఉంటే వాటిని పోలీసులకు అందజేసి సహకరించడం బాధ్యత. కాపాడమని పోలీసులను కోరతారు..కానీ, విచారణకు మాత్రం సహకరించరు. సీన్ ఆఫ్ అఫెన్స్ లో సీసీ కెమెరా దృశ్యాలనే పోలీసులు ముందు పరిశీలిస్తారు. ఛార్జ్ షీట్ వేయాలన్నా సీసీ టీవీ కెమెరాలు, వాటి దృశ్యాలదే కీలక పాత్ర. విచారణ కోసం సీసీ టీవీ ఫుటేజ్ ఎవరిని అడిగినా పోలీసులకు ఇవ్వడం రూల్ అని అన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది విజయశాంతి. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పాలనపై విజయశాంతి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఖజానా పూర్తిగా ఖాళీ అయినట్లు విజయశాంతి ఆరోపించారు. తెలంగాణ ఖజానాను కేసీఆర్ ఖాళీ చేసి వెళ్లారు. రాష్ట్రం ఇప్పటికే 7 లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయింది, అని ఆమె విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని.ఈ అంశాన్ని తాను గతంలో ఎన్నోసార్లు ప్రస్తావించానని పేర్కొన్నారు.

## కవాడిపల్లిలో దొంగల హల్ చల్

హయత్ నగర్ పెన్ పవర్: అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవాడి పల్లి గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుసగా రెండు ఇళ్లలో చోరికి పాల్పడిన దుండగులు1.3 కేజీల వెండి ఆభరణాలు, పది తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదు చోరీ చేసి పరారయ్యారుజ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల్ లో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

మేడ్చల్ జిల్లా పెన్ పవర్: ఉప్పల్ నియోజకవర్గంలో రాష్ట్ర పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పర్యటించారు. సర్కిల్ 2 లోని 9,10 వార్డుల లో ని రామంతాపూర్,ఇందిరానగర్, లక్ష్మారెడ్డి కాలనీ, స్వరూప్ నగర్, పద్మావతి కాలనీలో,సత్యానగర్,భరత్ నగర్ తదితర ప్రాంతాల్లో రూ . 41 కోట్ల 20 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి. కలెక్టర్ గౌతమ్,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,ఇంచార్జ్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఎమ్మెల్సీ కవిత పర్యటన

రంగారెడ్డి పెన్ పవర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. మణికొండ చేరుకున్న ఎమ్మెల్సీ కవిత కు మణికొండ బి.ఆర్.ఎస్ నేతలు బొక్కెలతో ఘన స్వాగతం పలికారు. అల్కాపురి కాలనీ రోడ్ నెంబర్ 25 లో గ్రీన్ స్పెస్ దీ ఫైవ్ అపార్ట్మెంట్ ఏ బ్లాక్ లో నివసించే బి.ఆర్.ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యం పాలయ్యారని, మంగళవారం నాడు కవిత మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ను పరామర్శించి,యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రామచంద్రారావు కు బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని కవితా తెలిపారు.

## సత్తెనపల్లిలో వృద్ధులకు అన్నదానం



హైదరాబాద్ పెన్ పవర్:ఏపీ కౌలు రైతు సంఘం నరసరావుపేట ఏరియా నాయకుడు, నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన మట్టం తిరుపతి స్వామి 20 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సత్తెనపల్లి పట్టణంలోని మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ, వృద్ధులకు. వికలాంగులకు. పేద ప్రజలకు పలు సందర్భంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దాసరి తిరుపతిరావు, ఎం. వి. రాఘవేంద్రరావు, ఆశ్రమ నిర్వాహకులు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆలోచనలు కార్య రూపం దాల్చేందుకు వీ హబ్ సహకారం....

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి ప్రతినిధి: పెన్ పవర్:యువత ఆలోచనలు కార్య రూపం దాల్చేందుకు వీ హబ్ సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యార్థులకు నిర్వహించిన ఐడియేషన్ బూట్ క్యాంపులో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యార్థులు జాబ్ చేసే ధోరణి నుంచి జాబ్ లు సృష్టించాలనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచి మనం పెరిగిన వాతావరణం ఒక మంచి జాబ్ దొరికితే లైఫ్ సెటిల్ అవుతుందని ఆలోచన మనకు ప్రేరేపిస్తుందని, వీ హబ్ ద్వారా యువతకు మరో వైపు గల అవకాశాలు, యువత ఆశయాలకు తోడ్పాటు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. చుట్టూ ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో వినూత్న ఆలోచనలు చేసి యువత పెద్ద పెద్ద కంపెనీలను స్థాపించిందని తెలిపారు. స్విగ్గి, ఓయో, రాపిడో, ఓలా వంటి వివిధ కంపెనీలు చిన్న చిన్న ఆలోచనలతో ప్రారంభమ య్యాయని అన్నారు. యువత తనకు పరిమితులు విధించు కోవద్దని, మనం ఆలోచిస్తే సమాజంలో అనేక అవకాశాలు వస్తాయని అన్నారు. చిన్న చిన్న ఆలోచనలతో వచ్చే యువతకు వీ హబ్ ద్వారా వివిధ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మన చుట్టూ ఉన్న ఏదైనా సమస్య పరిష్కారానికి యువత ఐడియా తో వస్తే దాన్ని కాదే రూపం దాల్చేందు కు అవసరమైన ఫైనాన్స్ సపోర్ట్, మార్కెటింగ్, ప్రోడక్ట్ తయారీ వంటి వివిధ దశల్లో తోడ్పాటు అందించేందుకు వీ హబ్ పని చేస్తుందని అన్నారు. యువత ఆలోచనకు సపోర్ట్ చేసేలా వీ హబ్ లో ఎకో సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ, 2018 లో వీ హబ్ ను గ్లోబల్ ఎకనామిక్ సమ్మెట్లో భాగంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సోషల్ ఇంపాక్ట్ లో భాగంగా మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ అందిస్తామని తెలిపారు. 17 నుంచి 23 వయసు మధ్యలో గల మహిళ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని అన్నారు. వీ హబ్ ద్వారా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. సొంత ఐడియా ఉన్న మహిళలకు సొంత వ్యాపార ఏర్పాటుకు అవసరమైన సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీ-హబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ లీడ్ జై, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మురళి, గోదావరి ఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష, విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సులభతర వాణిజ్యం,కంప్లైయన్స్ రిడక్షన్ లో ఎపిని ఉత్తమంగా నిలిపేందుకు చర్యలు

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో సులభతర వాణి జ్యం మరియు కంప్లైయన్స్ రిడక్షన్ అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ను ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించా రు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సుల భతర వాణిజ్య విధానం మరియు కంప్లైయెన్స్ రిడక్షన్ అంశాలకు సంబంధించి సిఎస్ మరియు కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ కు చెందిన రాష్ట్రానికి నోడలు అధికారిగా ఉన్న సెక్రటరీ కోఆర్డినేషన్ వందన గుర్నాని(ఎజీనిటజీనిజీ ఉబీటీనిజీనిటి) ఆధ్వర్యంలో సంబంధిత శాఖల కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ శాఖల్లో పెద్దఎత్తున సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు వేగవతంగా అవసరమైన అనుమతులు జారీతో పాటు ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహకారానికి సంబంధించి సింగిల్ విండో డెస్క్ విధానంలో తగిన చర్యలు తీసుకోవడం జరుగు తోందని పేర్కొన్నారు.అంతేగాక సులభతర వాణి జ్యం మరియు స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ లకు సంబంధించి ప్రస్తుత పరిస్థితులకు అనువు గా లేని పలు చట్టాల్లో మార్పులు తీసుకువచ్చేం దుకు కృషి జరుగుతోందని వివరించారు.ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా వేగవంతమైన వాణిజ్యానికి కృషి జరుగుతోందని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.అంతకు ముందు కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ సెక్రటరీ కోఆర్డినేషన్ మరియు రాష్ట్రానికి నోడలు అధికారిగా ఉన్న వందన గుర్నాని పవర్



పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సులభతర వాణిజ్యం మరియు కంప్లైయెన్స్ రిడక్షన్ అంశాలకు సంబంధించిన అంశాలను వివరిస్తూ కేబినెట్ కార్యదర్శి నేతృత్వంలో 18 మంది కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో ప్రత్యేక టాస్కు ఫోర్సు కమిటీ జాతీయ స్థాయిలో పనిచేస్తోందని తెలిపారు.అలాగే రాష్ట్రాల్లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ పనిచేస్తోందని అన్నారు.ఎపిలో సుమారు 23 రంగాల్లో మొదటి దశలో పలు కీలక అంశాల్లో ఇప్పటికే చేపట్టిన సంస్కరణలు,తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై వివరించారు.ముఖ్యంగా సులభతర వాణిజ్యం మరియు కంప్లైయెన్స్ రిడక్షన్ కు సంబంధించిన పలు చట్టాలు,సబ్ ఆర్డినేట్ లెజిస్లేషన్స్,మాస్టర్ ప్లాన్లు,ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లలో తగిన మార్పులు,చేర్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ మాట్లాడుతూ వికసిత్ ఎపి 2047లో భాగంగా ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధన లక్ష్యంగా ప్రభుత్వం తగిన ప్రణాళికలు సిద్దం చేసి అమలు చేస్తోందని తెలిపారు.5ఏళ్ళలో 20 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దఎత్తున కృషి చేస్తున్నట్టు చెప్పారు.అంతేగాక 2030 నాటికి ఎంఎస్ఎంఇ రంగాన్ని పెద్దఎత్తున పోత్సహించడం ద్వారా ఒక కుటుంబం ఒక ఎంటర్ప్రెన్యూర్ గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ పలు సంస్కరణలు తీసుకురావడంలో ఎపి దేశంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు.రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలుండగా వాటి పరిధిలో 21 అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల ద్వారా భవన నిర్మాణ అనుమతులను జారీ చేయడం జరుగుతోందని అన్నారు.కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ మాట్లాడుతూ వివిధ లైసెన్సులు,ట్రేడ్ లైసెన్సులను ఆన్లైన్ విధానంలోనే జారీ చేస్తున్నట్టు చెప్పారు. పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తిపన్నును ఆన్లైన్ విధానంలో వసూలు చేసేందుకు చర్యలు చేపట్టామని ఇప్పటికే 80 లక్షల డిమాండ్లను డిజిటలైజ్ చేయడం జరిగిందని వివరించారు.ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ వివిధ మద్యం దుకాణాల లైసెన్సు లాటరీ విధానంలో జారీ చేయడం జరుగుతోందని తెలిపారు.బార్ లైసెన్సులను ఆన్లైన్ లో జారీ చేస్తున్నట్టు వివరించారు.ఇంకా పలు శాఖల కార్యదర్శులు వారి వారి శాఖలకు సంబంధించి సులభతర వాణిజ్యం మరియు కంప్లైయెన్స్ రిడక్షన్ కు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అర్ధరహితం


**కాంగ్రెస్ అరవై ఏళ్ల అభివృద్ధి బీజేపీ పదేళ్లలో చేసింది..**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణా పట్ల బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని గత పదేళ్లలో కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా తెలంగాణకు చేసింది ఏమి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని జగిత్యాల బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణా బడ్జెట్ మొత్తం సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ కు కేటాయించి మిగతా 116 నియోజకవర్గాలను విస్మరిస్తే గత ఏడాది పైచిలుకు పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంలో దాదాపు అయిదువేల కోట్ల నిధులు ఒక్క కొడంగల్ కు మాత్రమే కేటాయించి 118 నియోజకవర్గాలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మూడు గంటల పాటు మీడియా సమావేశం నిర్వహించి తొమ్మిది లక్షల కోట్ల నిధులకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు,

జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 58,471 కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా తొమ్మిది లక్షల కోట్లకు సంబందించిన వివరణ ఇచ్చినప్పుడు కాంగ్రెసోల్ల నోర్లు ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళ్తున్నారని బిఆర్ఎస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన 10 నెలల్లో యాభై వేల కోట్లు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులు గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్బై శాతానికి పైగా ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్ ,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిండని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాద్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదేళ్లలో వాటిని 22 కు పెంచిందని జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40% ఉంటే ఇప్పుడు 95%కి పెరిగిందని పదవస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 5వ స్థానంలో ఉందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

# గ్రూప్ 2 పరీక్షల ఫలితాలు విడుదల



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రూప్ 2 అభ్యర్థుల పరీక్షల ఫలితాలు టీజీపీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 783 గ్రూప్ 2 పోస్టులు 2024 డిసెంబర్ 15, 16 తేదీలలో పరీక్ష నిర్వహించారు. గ్రూప్ అభ్యర్థుల మార్కులను, జనరల్ ర్యాంకు జాబితాను తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించింది. గ్రూప్ 2 పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్సైట్లో ఫలితాలు చెక్ చేసుకోవాలని టీజీపీఎస్సీ చైర్మన్ వెంకటేశం సూచించారు. ఎలాంటి హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయకుండా అభ్యర్థులు ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. గ్రూప్ 2 ఫలితాల కోసం క్లిక్ చేయండి.రిజల్ట్ పేజీ క్లిక్ చేసిన తరువాత ఓపెన్ అయిన పీడీఎఫ్ లో మీ హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేసి రిజల్ట్ చూసుకోండి. ఒక్కో పేపర్ 150 మార్కులు చొప్పున మొత్తం రెండు రోజులపాటు 4 పేపర్లు నిర్వహించారు. 150 క్వశ్చన్స్ ఉండగా, ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు కేటాయించారు. ఇందులో ఎలాంటి నెగటివ్ మార్కింగ్ లేదు. టీజీపీఎస్సీ సోమవారం నాడు గ్రూప్ 1 మెయిన్స్ రాత పరీక్షా ఫలితాలు విడుదల చేసింది. ఫలితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభ్యర్థులు రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేయాలి. ఆ ప్రాసెస్ పూర్తి అయిన తరువాత 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు ఫలితాలు విడుదల చేయనున్నారు. ఆ ప్రక్రియ సైతం పూర్తయితే గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన వారి తుది జాబితాను టీజీపీఎస్సీ ప్రకటించనుంది. గ్రూప్ 2 ఫలితాలపై అభ్యంతరాలు లాంటివి వస్తే.. అంతా పూర్తిచేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం మరో రిజల్ట్ విడుదల చేస్తారు. తరువాత గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన వారి తుది జాబితా ప్రకటించనున్నారు. టీజీపీఎస్సీ అధికారిక వెబ్ సైట్తెలంగాణ ఏర్పాటయ్యాక ఒకసారి గ్రూప్ 2 పోస్టులు భర్తీ చేశారు. గత ఏడాది గ్రూప్ 2 నిర్వహించినా పేపర్ల లీకులతో పలు ఎగ్జామ్స్ ఫలితాలు రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీలో ప్రక్షాళన చేపట్టి గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసింది. గత ఏడాది డిసెంబర్ నెలలో పరీక్ష నిర్వహించి మార్చి 11న మార్కుల వివరాలు, జనరల్ ర్యాంకింగ్స్ రిలీజ్ చేసింది. గ్రూప్ 2 పరీక్ష ద్వారా మున్సిపల్ కమిషనర్, సబ్-రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, ఏసీటీవో, తహసిల్దార్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

**నెక్ట్స్ గ్రూప్ 3 ఫలితాలు**

ఇదివరకే గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షల మార్కుల జాబితా విడుదల చేసిన టీజీపీఎస్సీ త్వరలో గ్రూప్ 3 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నెల 20లోపు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పోస్టులు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ ఎగ్జామ్ మార్కులు, జనరల్ ర్యాంకింగ్స్ వివరాలు టీజీపీఎస్సీ విడుదల చేయనుంది. అభ్యర్థుల నుంచి అభ్యంతరాల ప్రక్రియ కనుక పూర్తయితే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు అభ్యర్థుల జాబితా విడుదల చేస్తారు. ఆ ప్రక్రియ పూర్తయితే ఆయా పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నారు.

# కలెక్టరేట్ భవనం పైకెక్కి యువకుడి హల్ చల్

**హైదరాబాద్ పెన్ పవర్:** వెంటనే సమస్య పరిష్కరించకుంటే కిందకు దూకుతానంటూ ఓ యువ రైతు మెదక్ కలెక్టరేట్ భవనం ఎక్కి హల్చల్ చేసాడు. హవేళిఘణాపూర్ మండలం శమ్నాపూర్కు చెందిన పట్నం సురేందర్ తండ్రి రమేశ్ పేరున 15 గుంటల వ్యవసాయ భూమి ఉంది. పాతూర్ శివారులో మరో ఎకరం పొలం ఉండగా, మరికొంత భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం సమయంలో తండ్రి రమేశ్కు పట్టాదార్ పాసు పుస్తకం వచ్చింది.. కానీ అందులో సురేందర్ ఫొటోతో ఆధార్ లింక్ చేశారు. దీంతో రైతుబంధు, పంట రుణాలు పొందలేకపోతున్నారు. ఇదే క్రమంలో శమ్నాపూర్ శివారులో సురేందర్ గుంట వ్యవసాయ భూమి కొనుగోలు చేశాడు..అది అతని తండ్రి రమేశ్ పేరున వెళ్లింది. దానికి సైతం రైతుబంధు రావడం లేదు. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆత్మహత్యకు యత్నించాడు

# పోలీస్ కవాతు ఉత్సాహంగా నిర్వహించడంలో పోలీస్ బ్యాండ్ ప్రాముఖ్యత చాలా అవసరం



**జగిత్యాల, పెన్ పవర్:** భావోద్వేగాలకు తగ్గట్టుగా సంగీత భానులను వినిపించే పోలీస్ బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన భాగంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు... మంగళవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పీ చేతులమీదుగా పోలీస్ బ్యాండ్ సిబ్బంది కి స్పోర్ట్ డ్రెస్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కవాతు ఉత్సాహంగా నిర్వహించడంలో బ్యాండ్ ప్రాముఖ్యత చాలా అవసరం అని పోలీస్ బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన భాగంగా నిలుస్తుందని ఇది కేవలం సంగీత బృందంగా కాకుండా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో జరిగే అధికారిక వేడుకలు అయన స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, అమరవీరుల దినోత్సవం, పోలీసు పరేడ్లు, గౌరవ వందన కార్యక్రమాల్లో పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని అన్నారు.పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బందితో పోలీస్ బ్యాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ బ్యాండ్ పనితీరు ప్రశంసనీయంగా ఉందని ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బీమ్ రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు,బ్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు

# నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలు పరిష్కరించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళు లేని పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ జగిత్యాల అర్బన్ కాలనీవాసులు పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కోనీటున్నారు.జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.కాలని పక్కన ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ వల్ల కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందని దీన్ని వేరే చోటికి తరలించాలని వారు ఎమ్మెల్సీని కోరారు.అలాగే నీటి సమస్య తీవ్రంగా ఉందని దీంతో కాలనీవాసులం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని, వేసవి కాలం మరింత జటిలం కాకుండా అధికారులకు తగు ఆదేశాలివ్వాలని వారు జీవన్ రెడ్డిని కోరారు.

## జొన్నపంటకు మద్దతు ధర కల్పించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** జిల్లాలో జొన్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతుల నష్టపోతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కే. అచ్చెన్నాయుడు దృష్టికి నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు తీసుకువెళ్లారు. మంగళవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడుని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య లు కలిశారు. నంద్యాల జిల్లాలో జొన్న పంట సాగు విస్తీర్ణం విస్తారంగా ఉందని పేర్కొన్నారు. క్వింటా జొన్నలకు రూ. 2400 మాత్రమే చెల్లిస్తున్నారని, రూ. 3400 కు మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ మంత్రిని మంత్రులు ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోరారు. జొన్న రైతులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని, మంత్రులు, ఎమ్మెల్యేల ప్రతిపాదనపై మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చి సానుకూలంగా స్పందించారు.

## ఆహోబిలంలో బ్రహ్మోత్సవాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** పాల్గుణ శుద్ధ పంచమి నుండి పౌర్ణమి వరకు ఆహోబిలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారికి కళ్యాణోత్సవం ఎంతో వేడుకగా నిర్వహిస్తారు. ఎక్కడైనా భగవంతుడి కళ్యాణం జరిగితే భక్తులే భగవంతుడి వద్దకు వెళుతుంటారు. కానీ నా పెళ్ళికి రండి అంటూ దైవమే భక్తుల వద్దకు వెళ్లే సందర్భం మాత్రం ఒకే ఒక్కచోట ఉంటుంది. అది అహోబిల లక్ష్మీనరసింహ స్వామికే ప్రత్యేకం. అహోబిలం క్షేత్రంలో కొలువైన జ్వాలా నరసింహస్వామి. ప్రహ్లాదవరద స్వాములు పల్లకిలో కొలువై గ్రామాలకు వెళ్లి భక్తులకు తమ దర్శన భాగ్యం కల్పిస్తుంటారు. ఈ ప్రత్యేకమైన వరాన్ని కర్నూలు జిల్లాలోని 33 గ్రామాల ప్రజలు అందుకుంటున్నారు. ఇందులో భాగంగానే పార్వేట పేరిట ఆలయాన్ని, ఆప్తులను విడిచి భక్తుల చెంతకు పయనమవుతారు స్వామి. పరి అంటే గుర్రం. గుర్రంపై వేటాడడాన్ని పార్వేట అంటారు. ఈ సంప్రదాయం చాలా వైష్ణవ క్షేత్రాల్లో ఉంటుంది. ఇది ఒక్కరోజు మాత్రమే కొనసాగుతుంది. కానీ అహోబిలంలో మాత్రం ఈ ఉత్సవం పేరిట ఏకంగా 45 రోజుల పాటు స్వామిని ప్రజల మధ్యనే ఉంచుతారు. ఎగువ అహోబిలంలోని జ్వాలా నరసింహ స్వామి, దిగువ అహోబిలంలో ఉన్న ప్రహ్లాద వరద స్వామి ఇద్దరినీ ఒకే పల్లకిలో ఉంచి ఈ ఉత్సవాన్ని జరపడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి ముందు 45 రోజుల పాటు స్వామివార్లకు సరిపడా ఆహారాన్ని అందించే "అన్న కూటోత్సవం" నిర్వహిస్తారు. ఆ తర్వాత దాదాపు 45 రోజులపాటు ప్రజల మధ్యనే రాత్రనక, పగలనక గడుపుతూ వారి కష్టసుఖాలను

తెలుసుకుంటూ, తన కల్యాణోత్సవానికి రమ్మని భక్తులను ఆహ్వానిస్తారు స్వామి. కార్యక్రమం పూర్తి చేసుకుని అలసి సొలసి అహోబిలం చేరిన స్వామివార్లకు బడలిక తొలగేలా పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం 81కలశాలతో తిరుమంజనం నిర్వహిస్తారు. తర్వాత పాల్గుణ శుద్ధ పంచమినుంచి పౌర్ణమి వరకు స్వామివార్లకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. కులమతాలకు అతీతంగా స్వామి ఉత్సవాలు జరుగుతాయి. స్వామి పరిణయమాడిన చెంచులక్ష్మిని స్థానిక చెంచులు తమ ఆడపడుచుగా భావిస్తారు. నరసింహ స్వామిని ఓబులేసుగా పిలుస్తారు. పార్వేట ఉత్సవాల్లో వీరే ముందుడి పల్లకిని ఆహ్వానించి, నడిపిస్తారు. స్వామి తమ గ్రామానికి వచ్చిన రోజునే సంక్రాంతిగా భావించి పండగ చేసుకుంటారు.

# తెలంగాణకే తలమానికం...

# ఎన్డీఎస్ఎల్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణకే తలమానికం... ఎన్డీఎస్ఎల్ కర్మాగారాలు అని బీజేపీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. మంగళవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన పిలుపు మేరకు మెట్ పల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి రైతులు, రైతు సంఘ ప్రతినిధులతో కలిసి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు గంటపాటు రహదారిపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్నిచేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు హాజరై మాట్లాడారు 1947లోనే బోధన్ లో ఎన్డీఎస్ఎల్ కర్మాగారం ప్రారంభమైందన్నారు. కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2015లో లే ఆఫ్ ప్రకటించి మూసివేసారన్నారు. దీంతో సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోతున్నారన్నారు. కర్మగారాలను అర్ధంతరంగా మూసివేయడంతో చెరుకు రైతులకు ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కాగా 2013లోనే బీజేపీ ఆధ్వర్యంలో ముత్యంపేట చక్కర కర్మగారాన్ని తెరిపించాలని డిమాండ్ చేస్తూ మెట్ పల్లిలో రైతులతో కలిసి పార్టీలకతీతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం కర్మాగారం మూతపడడంతో చెరుకు రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి రెండు నవోదయ పాఠశాలలను మంజూరు చేయించిన



ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దక్కుతుందన్నారు. ఒకటి కోరుట్ల నియోజకవర్గంలో, మరొకటి జక్రాన్ పల్లిలో మంజూరు చేయించామని, కానీ అక్కడి బోధన్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా తాత్కాలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని అన్నారు. జక్రాన్ పల్లిలో కాకుండా బోధన్ ఎమ్మెల్యే అవగాహన లేమితో బోధన్ షుగర్ ఫ్యాక్టరీ భూమిని కేటాయించారని, ఈ నిర్లక్ష్యానికి కారణంగా కేంద్ర ప్రభుత్వం తాత్కలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం నిలిపివేసిందన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా సుమారు పదివేల మంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటు తాత్కాలికంగా ఆగిపోవడంతో విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి చెరుకు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే చక్కర కర్మగారాన్ని తెరిపించాలని, కర్మాకారానికి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ఆది నుంచి రైతుల సంక్షేమానికి బీజేపీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. ఆయన కృషి మేరకు పసుపు బోర్డును సాధించుకున్నామని, పసుపు రైతుల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, ధర్నా కార్యక్రమ కన్వీనర్, రాష్ట్ర నాయకులు ఏలేటి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా – సుఖేందర్ గౌడ్, నరేష్, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేపీ నాయకులు, రైతు సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, గుంటుక సదాశివ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పంచిరి విజయ్, రాజ్ పాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బింగి వెంకటేష్, దొనికెల నవీన్, డాక్టర్ వెంకట్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, బొడ్ల నరేష్, గుగ్గిళ్ళ తుకారం గౌడ్, బొడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, బొడ్ల గౌతమ్, జక్కుల జగదీష్, సదాశివ్, మహేష్, బొమ్మెల శంకర్, జంగల ఆనంద్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, సుంచు రణధీర్, రాజారెడ్డి, కొయ్యల లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, చెట్లపల్లి సాగర్, కలాల సాయిచందు, ఇట్యాల నవీన్, కుడుకల రఘు, కలిగోట శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు రైతులకు రూ. 15 వేలు మద్దతు ధరకల్పించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి పసుపు రైతులకు రూపాయల 15 వేలు మద్దతు ధర కల్పించి వారిని ఆదుకోవాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు.

**రైతు ఐక్యవేదిక జగిత్యాల** జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పసుపు మద్దతు ధర కోసం నిరసన ధర్నా కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మద్దతు తెలిపారు. ఈ మేరకు మాజీ జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ...పసుపు బోర్డు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం కనీసం బడ్జెట్లో రూపాయి నిధులు కూడా వెచ్చించలేదని అన్నారు. ఓట్ల కోసం ఎన్నికలలో రైతులకు విచ్చలవిడిగా హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత రైతులను కాంగ్రెస్ మరియు బిజెపి ప్రభుత్వాలు మోసం చేశాయని అన్నారు. మార్కెట్లో సిండికేట్ గా ఏర్పడి పసుపు ధరలను తగ్గిస్తున్న దళారులను గుర్తించి వెంటనే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్వింటాలకు 15 వేల ధర మద్దతు కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ ఇప్పుడు మార్కెట్లో పసుపు ధర సగం కూడా లేదని అన్నారు. మొదటి నుంచి కూడా పసుపు బోర్డు కోసం, మద్దతు ధర కోసం పోరాడుతున్న నాయకురాలు మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత, బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి పసుపు రైతులకు రూపాయల 15 వేలు మద్దతు ధర కల్పించి వారిని ఆదుకోవాలని దావ వసంత అన్నారు.